జాతీయ వార్తను ఈ-పేపర్‌లోనూ, డబ్ల్యుడబ్ల్యూడబ్ల్యూ.జాతీయవార్త.కామ్‌లో కూడా వీక్షించవచ్చు.

epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

# జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..

జాతీయ వార్త తెలుగు దినపత్రిక

మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రికలో ప్రచురిస్తాం. మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761

epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

శుక్రవారం | 14-11-2025 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 511 పేజీలు: 4 వెల : రూ.7

# 16 నెలలు.. 10 కేసులు





* రాజకీయ కక్షతోనే నాపై కేసులు * ప్రజల కోసం ప్రశ్నించడం నేరమా? * భయపడేది లేదు * మాజీ మంత్రి అప్పలరాజు * మరోసారి సీదిరిని విచారించిన కాశీబుగ్గ పోలీసులు

శ్రీకాకుళం/పలాస, నవంబర్ 13 (వార్త): కూటమి ప్రభుత్వం గత 16 నెలల్లో తనపై 10 కేసులు నమోదు చేయించారు.. ఇది రాజకీయ కక్షతో చేస్తున్న కుట్ర.. తాను ప్రజల కోసం మళ్లీమళ్లీ పోరాడుతాను.. అరెస్టులు, కేసులకు భయపడేది లేదు.. అని మాజీ మంత్రి, వైసీపీ నేత డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. గత శనివారం పలు కేసులకు సంబంధించి విచారణకు రావాలని సీదిరికి కాశీబుగ్గ పోలీసులు నోటీసులు ఇచ్చిన విషయం తెలిసిందే. ఆరోజు సుమారు ఏడు గంటల పాటు సుదీర్ఘ విచారణ అనంతరం రాత్రికి విడిచిపెట్టారు. ఆ తర్వాత మళ్లీ పోలీసులు మరో నోటీసు ఇస్తూ గురువారం విచారణకు హాజరుకావాలన్నారు. దీంతో సీదిరి మరోసారి కాశీబుగ్గ పోలీస్‌స్టేషన్‌కు అనుచరులతో కలిసి వెళ్లారు. విచారణ అనంతరం మీడియాతో సీదిరి అప్పలరాజు మాట్లాడారు. ఏడేళ్ల క్రితం నమోదు చేసిన కేసులో గత శనివారం విచారణకు పిలిచారన్నారు. ప్రస్తుతం మరో కేసుకు సంబంధించి పోలీసులు పలు ప్రశ్నలు వేశారన్నారు. నకిలీ మద్యం వ్యాపారాలపై ప్రజా ప్రయోజనాల కోసం నిరసన ర్యాలీ నిర్వహించినందుకు తనపై కేసు నమోదు చేశారన్నారు. ప్రజల కోసం మేము ర్యాలీ చేశామని తెలిపారు. ఆ ర్యాలీని పోలీసు విధులకు ఆటంకం కలిగించామంటూ కేసు పెట్టడం విచారకరమన్నారు. కూటమి ప్రభుత్వం తనపై కక్ష సాధింపు చర్యలు చేపడుతుందన్నారు. విద్యుత్ చార్జీలు పెంచారని ప్రజల తరపున నేను నిరసన చేపట్టాను. దానిపైనా మరో కేసు పెట్టారన్నారు. తాను వైద్య వృత్తి నుంచి వచ్చి రాజకీయాలు చేస్తున్నానని తెలిపారు. కూటమి ప్రభుత్వం తనలాంటి వారిపై తప్పుడు కేసులు పెట్టి భయపెట్టేందుకు చూస్తోందన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఎప్పుడూ ప్రతిపక్ష నాయకులపై ఇలాంటి కేసులు పెట్టలేదన్నారు. ప్రజల సమస్యలపై ప్రశ్నిస్తే కేసులు పెట్టడం ఇదెక్కడి విడ్డూరమని, ప్రజా సమస్యలపై మాట్లాడడం నేరమా అని అప్పలరాజు ప్రశ్నించారు. మరోసారి విచారణకు పిలుస్తామని రావాల్సివుంటుందని పోలీసులు చెప్పారన్నారు.




## ధర్మాన, తమ్మినేనిలపై కేసు..

మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావుపై గురువారం కేసు నమోదైంది. వైద్య కళాశాలల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ బుధవారం శ్రీకాకుళం నగరంలోని డే అండ్ నైట్ కార్యాలయం నుంచి తహసీల్దారు కార్యాలయం వరకు వైసీపీ నేతలు భారీ ర్యాలీ నిర్వహించారు. దానికి సంబంధించి పోలీసుల నుంచి ఎలాంటి అనుమతి తీసుకోలేదు. ఈ సందర్భంగా ర్యాలీలో పాల్గొన్న మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావుతో పాటు శాసనసభ మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం, వైసీపీ జిల్లా సమన్వయకర్త, ఎమ్మెల్సీ కుంబా రవిబాబు, మరో 200 మంది నాయకులు, కార్యకర్తలపై నిబంధనల ఉల్లంఘన కేసు నమోదు చేశారు.



# విద్యార్థిని.. వేధించారు!

* సీనియర్లపై చర్యలు తీసుకోండి
* ట్రిపుల్ ఐటీ క్యాంపస్‌లో క్యాంపస్‌లో తల్లిదండ్రులు, విద్యార్థుల ఆందోళన
* వర్సిటీ అధికారులు, పోలీసుల హామీతో ఆందోళన విరమణ
* బీటెక్ విద్యార్థి ఆత్మహత్య ఘటనలో సీనియర్లపై కేసు
* ఎనిమిది మంది విద్యార్థులను సస్పెన్షన్ చేసిన ట్రిపుల్ ఐటీ అధికారులు



శ్రీకాకుళం క్రైం/ఎచ్చెర్ల, నవంబరు 13 (వార్త): బీటెక్ విద్యార్థి ఆత్మహత్య ఘటనకు బాధ్యులైన సీనియర్లపై చర్యలు తీసుకోవాలని కోరుతూ క్యాంపస్ ఆవరణలో తల్లిదండ్రులు, విద్యార్థులు గురువారం ఆందోళనకు దిగారు. క్యాంపస్ డైరెక్టర్ కార్యాలయం బయట బైఠాయించారు. తన కుమారుడి మృతికి క్యాంపస్‌లో పర్యవేక్షణ లోపమే కారణమని ప్రతిపాటి సృజన్ తల్లిదండ్రులు జ్యోతి, శివకృష్ణ ప్రసాద్‌లు కన్నీరుమున్నీరయ్యారు. కొంతమంది సీనియర్ విద్యార్థుల వేధింపుల వల్లే మా కుమారుడు మృతి చెందాడని ఆరోపించారు. వీరికి మద్దతుగా పెద్ద ఎత్తున జూనియర్ విద్యార్థులు ఆందోళన చేశారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారుతుండడంతో ట్రిపుల్ ఐటీ అధికారులకు పోలీసులకు సమాచారం అందించారు. శ్రీకాకుళం డీఎస్పీ వివేకానంద, జేఆర్‌పురం సీఐ ఎం.అవతారం, ఎస్ఐలు వి.సందీప్‌కుమార్, జి.లక్ష్మణరావు, వై.మధుసూదనరావు పోలీసు బలగాలతో క్యాంపస్‌కు చేరుకున్నారు. ట్రిపుల్ ఐటీ అధికారులతో పాటు మృతి చెందిన విద్యార్థి తల్లిదండ్రులు, విద్యార్థులతో మాట్లాడారు. సృజన్ ఆత్మహత్యకు కారణమని నాలుగో సంవత్సరం విద్యార్థులు కారణమని ఆరోపిస్తూ మృతుడి తల్లి పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు 8 మంది సీనియర్ విద్యార్థులను పోలీసులు ఎచ్చెర్ల పోలీసుస్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేశారు. ఆర్జీయూకేటీ శ్రీకాకుళం క్యాంపస్‌లో విద్యార్థి సృజన్ ఆత్మహత్యపై విచారణకు యూనివర్సిటీ అధికారులు కమిటీని ఏర్పాటు చేశారు. వారిచ్చిన నివేదిక మేరకు ఎనిమిది మంది విద్యార్థులను క్యాంపస్ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు వర్సిటీ అధికారులు ప్రకటించారు.





### కిడ్నాప్ కేసులో
# ముగ్గురు అరెస్ట్
* మరో నలుగురు కోసం గాలింపు
* ఏఎస్పీ శ్రీనివాసరావు

పలాస, నవంబర్ 13 (వార్త): కిడ్నాప్ కేసులో ముగ్గురిని అరెస్టు చేశామని, మరో నలుగురు కోసం గాలింపు చర్యలు చేపట్టామని శ్రీకాకుళం అడిషనల్ ఎస్పీ పి.శ్రీనివాసరావు తెలిపారు గురువారం కాశీబుగ్గ పోలీస్ స్టేషన్లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముద్దాయిలు ఎంతటి వారైనా సరే ఉపేక్షించేది లేదని, తప్పు చేసిన వారు చట్టానికి లొంగిపోవాల్సిందేనన్నారు. కిడ్నాప్ కేసుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. పలాసకు చెందిన వైశ్యరాజు లక్ష్మీనారాయణ తనకు అమదాలవలసలో ఉన్న బిల్డింగును ఏ1 ముద్దాయి పొట్నూరు వేణుగోపాలరావుకి రూ.65,00,000లీజ్‌కు ఇచ్చారన్నారు. ఆ బిల్డింగ్‌లో వేణుగోపాలరావుతో పాటు అతని కుటుంబీకులతో కలిసి కామేశ్వరి సూపర్ మార్కెట్ నడుపుతున్నారన్నారు. బిల్డింగ్ ఓనరు అయిన వైశ్యరాజు లక్ష్మీనారాయణ బ్యాంకులో లోన్ తీసుకొని తిరిగి లోన్ డబ్బులు కట్టడం లేదని బ్యాంకు వారు బిల్డింగ్ ను సీజ్ చేయడానికి వచ్చారు. దీంతో లీజుదారుడు వేణుగోపాలరావు, బిల్డింగ్ యజమాని లక్ష్మీనారాయణ మాట్లాడుకుని సదరు లోన్ కట్టేందుకు గాను భవన యజమానికి ఒక కోటి 10లక్షలు నగదు ఇచ్చారు. అలాగే ఈ భవనాన్ని తన, కుటుంబ సభ్యుల పేరున తనఖా రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. భవన యజమానికి తీసుకున్న అప్పును చెల్లించకపోవడంతో ఆ బిల్డింగ్ రిజిస్ట్రేషన్ చేయాలని యజమానిపై ఒత్తిడి చేశాడన్నారు. అయినప్పటికీ భవన యజమానికి ముందుకురాకపోవడంతో వేణుగోపాలరావు ఆ భవనాన్ని సొంతం చేసుకోవాలనే ఉద్దేశంతో తన స్నేహితుడైన ఏ2 బొడ్డేపల్లి శ్రీనివాసరావుకు విషయం తెలియజేసి, ఇద్దరూ కలిసి పథకం వేసుకున్నారు. మరో ఐదుగురితో కలిసి ఈనెల ఆరో తేదీన ఆమదాలవలసలోని చింతాడ వద్ద కలిసి పథకం రచించుకున్నారు. అదే రోజు రెండు కార్లలో పలాస చేరుకొని పలాసలోని మోర్ సూపర్ మార్కెట్ పక్కన గల సాయిరాం టీ టైం వద్ద బిల్డింగ్ యజమాని వైశ్యరాజు లక్ష్మీనారాయణను గమనించి అక్కడి నుండి అతనిని బలవంతంగా బొడ్డేపల్లి శ్రీనివాసరావు కారులో ఎక్కించుకుని వెళ్లిపోయాడు. లక్ష్మీనారాయణ పెనుగులాడగా అతనిపై దాడికి పాల్పడ్డారు. భవన యజమాని కుటుంబీకులు కాశీబుగ్గ పోలీసులకు ఫిర్యాదు చేసిన విషయం తెలుసుకుని అతడిని ఆముదాలవలస ఎఫ్‌సీ గోడౌన్ వద్ద వదిలిపెట్టి వెళ్లిపోయారు. భవన యజమాని పలాస చేరుకుని పోలీసులను ఆశ్రయించారు. ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి ఆదేశాల మేరకు ఏఎస్పీ శ్రీనివాసరావు, ఇన్చార్జి డీఎస్పీ లక్ష్మణరావు, కాశీబుగ్గ సీఐ సూర్యనారాయణ, కాశీబుగ్గ ఎస్ఐ నరసింహామూర్తి, సిబ్బంది బుధవారం పలాస బస్టాండ్ జంక్షన్ వద్ద పొట్నూరు వేణుగోపాలరావు, అలమండ తాతారావు, పొట్నూరు జీవన్‌లను పట్టుకున్నారు. గురువారం వారిని అరెస్టు చేశారు. మరో నలుగురు పరారీలో ఉన్నట్టు డీఎస్పీ తెలిపారు.



జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



## టీడీపీ కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటాం



**పలాస, నవంబరు 13(వార్త):** టీడీపీ కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటామని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. ఇటీవల కాశీబుగ్గలో జరిగిన తొక్కిసలాటలో మృతి చెందిన డొక్కర అమ్ములుకి టీడీపీ సభ్యత్వం ఉండటంతో ఆమె కుటుంబానికి గురువారం పలాస ఎమ్మెల్యే గౌతు శిరిష తన కార్యాలయంలో రూ.5లక్షల సభ్యత్వ బీమా చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ఉండి పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా ఆదుకుంటామని, కుటుంబసభ్యులు అధైర్య పడవద్దని సూచించారు. కార్యకర్తలను టీడీపీ ప్రభుత్వం ఆదుకుంటుందని, ఎవరికి కష్టమైనా తెలుగుదేశం ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట దువ్వాడ శ్రీకాంత్, బడ్డ నాగరాజు, గాలి కృష్ణారావు, గురిటి సూర్యనారాయణ, జోగి రమేష్, తెలుగుదేశం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## షార్ట్‌సర్క్యూట్‌తో ఫర్నిచర్, మొబైల్ షాప్ దగ్ధం





**జి.సిగడాం, నవంబరు 13(వార్త):** వాంద్రంగి పాత బస్టాండ్ జంక్షన్ పరిధిలో విద్యుత్ షార్ట్‌సర్క్యూట్‌తో ఓ ఫర్నిచర్, మొబైల్ షాప్ దగ్ధమైంది. ఆ గ్రామానికి చెందిన అరసవిల్లి రాంబాబు, పొగిరి తవిటినాయుడు బుధవారం రాత్రి ఆ దుకాణాలను మూసి, ఇంటికి వెళ్లిపోయారు. గురువారం తెల్లవారు జామున సమయం 2 నుంచి 3 గంటల సమయంలో విద్యుత్ షార్ట్‌సర్క్యూట్‌తో రెండు దుకాణాలకు నిప్పంటుకుంది. చుట్టుపక్కల ఉన్నవారు గమనించి అగ్ని మాపక సిబ్బందికి సమాచారం ఇవ్వగా, వెంటనే వచ్చి మంటలను అదుపు చేశారు. ఇంతలోనే ఫర్నిచర్ షాపులోని అతి విలునైన డిజయన్ మిషన్, కలప కాలి బుడిదయ్యాయి. మొబైల్ షాపులోని మొబైల్స్, రిపేరింగ్ స్పేర్ పార్ట్స్, అతి విలువైన మొబైల్ షోల్డర్ పరికరాలు దగ్ధమయ్యాయి. ఫర్నిచర్ షాప్‌లో రూ.20 లక్షల వరకు, మొబైల్ షాపులో సుమారు 3 లక్షల నుంచి 4 లక్షల వరకు నష్టం వాటిల్లిందని బాధితులు భోరున విలపించారు. తమను ప్రభుత్వం అదుకోవాలని వేడుకున్నారు.

## జలజీవన్ మిషన్ బోర్లు ప్రారంభం



**జి.సిగడాం, నవంబరు 13(వార్త):** ప్రజలకు మంచినీటి సౌకర్యం కల్పించే దిశగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నట్లు టీడీపీ మండల అధ్యక్షుడు కుమరాపు రవికుమార్ తెలిపారు. గురువారం పాలఖండ్యాం పంచాయతీ సీతా రాంపురంలో జలజీవన్ మిషన్ పథకంలో భాగంగా రూ.27 లక్షలు, ఆనందపురం పంచాయతీ అబోతు గ్రామంలో రూ.8లక్షలతో గ్రామీణ ప్రాంతాల్లోని ఇళ్లకు కొళాయి కలెక్షన్ల ద్వారా 'సురక్షితమైన తాగునీటిని అందించడానికి రూ.34 లక్షలతో బోర్లును ప్రారంభించారు. సీతారామపురంలో 10వేల లీటర్ల సురక్షిత తాగునీటి వాటర్ ట్యాంక్ నిర్మాణం, పైపులైన్లు కూడా చేపట్టనున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ పథకానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమానంగా నిధులను సమకూరుస్తున్నాయని, బోర్ల ద్వారా కొళాయిలకు నీరు సరఫరా చేసేలా ఈ పథకం కింద పనులు జరుగుతున్నాయన్నారు. గ్రామాల్లో ప్రజల తాగునీటి అవసరాలను తీర్చడం ఈ పథకం ప్రధాన లక్ష్యమని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చిత్తిరి మంజు, ధారబోయిన రేయమ్మ, రైల్వే జోనల్ ప్రాంతీయ సలహా సభ్యులు బాలబొమ్మ వెంకటేశ్వంరావు, సర్పంచ్ ప్రతినిధి దారబోయిన ధర్మారావు, చిత్తిరి మోహన్, బీజేపీ జిల్లా కార్యదర్శి వజ్జపర్తి రఘురాం, పొగిరి నారాయణరావు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ నాగరాజు, టంకాల అప్పలనాయుడు, రమణ, మానం సత్యారావు పాల్గొన్నారు.

## గణితం జీవితంలో ఒక భాగం



**ఇచ్ఛాపురం నవంబరు 13(వార్త):** ధారణ, ధార, సృజనల సమ్మేళనమే గణిత అవధానం అని గణిత అవధాని మడ్డు తిరుపతిరావు మాస్టర్ అన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ కార్యక్రమంలో భాగంగా తేలుకుంచిలోని ప్రభుత్వ పాఠశాల ఆవరణలో ప్రాజెక్టు ఆఫీసర్ సంతోష్‌కుమార్ అధ్యక్షతన జరిగిన గణిత దశావధానం అందరినీ ఆకట్టుకుంది. కంచిలి మండలం బూరగాం గ్రామానికి చెందిన గణిత అవధాని మడ్డు తిరుపతిరావు మాస్టర్ హాజరై గణితంలో వివిధ అంశాలపైన విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు క్షణాల్లో సమాధానాలు చెప్పి, ధారణతో అందరినీ ఆశ్చర్య పరిచారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, పాఠశాల ఉపాధ్యాయులు నాగేశ్వరరావు, హేమరావు, విద్యార్థులు సాయిప్రియ, మమత బెహరా పద్మా వతి, పూజిత, విజయ, చరణ్, భాస్కర్, హరీష్ పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి టెన్నికాయిట్ పోటీలకు రేపు జిల్లా జట్టు ఎంపికలు

**పలాస, నవంబరు 13(వార్త):** ప్రభుత్వ ఉన్నత పాఠశాల పలాస క్రీడా మైదానంలో ఈనెల 15న మధ్యాహ్నం 2గంటలకు 14ఏళ్ల లోపు విభాగంలో బాల బాలికల టెన్నికాయిట్ ఎంపికలు నిర్వహించబడునని శ్రీకాకుళం జిల్లా టెన్నికాయిట్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు మల్లా సంతోష్ కుమార్, సుడియా వెంకట జోగారావు, రాష్ట్ర టెన్నికాయిట్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు పి. తవిటయ్య ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ ఎంపికలలో పాల్గొను క్రీడాకారులు 01.01. 2011 తర్వాత పుట్టిన వారై ఉండాలని, ఎంపికలకు వచ్చే క్రీడాకారులు వయసు ధ్రువీకరణ పత్రము, ఆధార్ కార్డు, నాలుగు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు తీసుకురావాలని తెలియజేశారు. జట్టుకు ఎంపికైన క్రీడాకారులు నవంబరు 20, 21 తేదీలలో మందస మండలం సొండిపూడి ఉన్నత పాఠశాల మైదానంలో జరుగు రాష్ట్ర పోటీలలో పాల్గొందురని పి.తవిటయ్య తెలియజేశారు.

## జాతీయ పోటీలకు గౌతమ్ .. అభినందించిన మహతి సంస్థ

**ఇచ్ఛాపురం, నవంబరు 13(వార్త):** జాడపూడి గ్రామానికి చెందిన బోయిరిశెట్టి గౌతమ్ (జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆర్.బెల్గాం పాఠశాలలో 10వ తరగతి విద్యార్థి) విజయవాడలో జరిగిన రాష్ట్రస్థాయి మృదంగ పోటీల్లో ప్రథమ స్థానం పొంది జాతీయ స్థాయికి ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా మహతి సాంస్కృతిక కళాసేవా సంస్థ ఆధ్వర్యంలో ఈదుపురం సీతారామాలయ ప్రాంగణంలో గురువు చలపరాయి వినోద్‌కుమార్ గౌతమ్‌ను అభినందనలు తెలిపి, ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మహతి సాంస్కృతిక కళాసేవా సంస్థ వ్యవస్థాపక కార్యదర్శి తిప్పన ధనంజయ రెడ్డి, గౌరవ అధ్యక్షుడు గొనప లక్ష్మణమూర్తి, అధ్యక్షుడు రంగాల జానకిరామరెడ్డి, ఉపాధ్యక్షుడు నర్తు గంగయ్య మాస్టర్, ప్రధాన సలహాదారులు తిప్పన దాలయ్య రెడ్డి, కోశాధికారి కొప్పల హేమంత్, ఉప కోశాధికారి కారింగి త్రినాథ్‌రెడ్డి, సలహాదారులు బోర రామారావు రెడ్డి, దూట్ల వెంకటేశం, మార్పు నారాయణరావు, ధనాలశెట్టి కూర్మా రావు, గుజ్జు కూర్మారావు, పొందల శ్రీనివాస్, బొర్రా జయదేవ్, దల్లి ఢిల్లీరావు, చిట్టి డోలక్, నీలగిరి రామకృష్ణ, నర్తు భానోజీరావు, బచ్చు రాము, గ్రామ పెద్ద రెడ్డి అంబటి, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



## టీడీపీ బలోపేతానికి సమష్టిగా పనిచేయాలి

✻ రాష్ట్ర పీయూసీ చైర్మన్, ఎమ్మెల్యే కూన రవికుమార్ ✻ మండల, యూనిట్, గ్రామ, బూత్ కమిటీల ప్రమాణస్వీకారం



**ఆమదాలవలస, నవంబరు13(వార్త):** తెలుగుదేశం పార్టీ మరింత బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు సమష్టిగా పనిచేయాలని రాష్ట్ర పీయూసీ చైర్మన్, ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ సూచించారు. గురువారం ఆమదాలవలసలో తెలుగు దేశం పార్టీ మండల, యూనిట్, క్లస్టర్, గ్రామ, బూత్ కమిటీలచే ప్రమాణ స్వీకారం చేయించారు. ప్రత్యేక పార్టీ పరిశీలకులుగా మాజీ ఎమ్మెల్సీ బుద్ధా నాగజగదీశ్వర రావు పాల్గొన్నారు. తొలుత ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పార్టీ జెండాను ఎగురవేశారు. ప్రమాణ స్వీకారం జరిగిన తర్వాత ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేయాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందన్నారు. పార్టీ మరింత బలోపేతానికి గాను మండలం నుంచి బూత్‌ల వరకూ అన్ని కమిటీలు ఏర్పాటు చేశామన్నారు. అందరూ సమన్వయంతో పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, యూనిట్ అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



**శ్రీకాకుళం:** శ్రీకాకుళం నియోజకవర్గం నగర, మండల, క్లస్టర్, యూనిట్, గ్రామ, డివిజన్, బూత్ నూతన కమిటీల ప్రమాణ స్వీకార కార్యక్రమం శ్రీకా కుళం ఎమ్మెల్యే గొండు శంకర్ ఆధ్వర్యంలో గురు వారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కమిటీ సభ్యులంతా సమన్వయంతో పనిచేయాలన్నారు. పార్టీ అబ్జర్వర్ చింతల రామకృష్ణ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో రూరల్ మాజీ ఎంపీపీ గొండు జగపతి, వంశధార ప్రాజెక్టు చైర్మెన్ అరవల రవీంద్ర, వివిధ రాష్ట్ర కార్పొరేషన్‌ల డైరెక్టర్లతో పాటు నగర పార్టీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పాండ్రంకి శంకర్, కోరాడ హరగోపాల్, రూరల్ మండల పార్టీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మూకళ్ల శ్రీనివాసరావు, కంచు దశరథ, గార మండల పార్టీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి లోపింటి, రాధకృష్ణ (చిన్నా), బడగల వెంకట అప్పారావు, వివిధ అనుబంధ సంఘాల కమిటీలు, నియోజకవర్గం పార్టీ నాయకులు, డివిజన్ ఇంచార్జిలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నారాయణలో ఉచిత వైద్య శిబిరం





**శ్రీకాకుళం, నవంబరు13 (వార్త):** నగరంలోని మధురా నగర్‌లో గల నారాయణ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో గురువారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. నారాయణ సెంట్రల్ ఆఫీస్ ఆధ్వర్యంలో నిర్వహించిన శిబిరంలో విద్యార్థులు, వారి తల్లి దండ్రులు, స్కూల్ ఉపాధ్యాయులు, సిబ్బందికి కేర్ ఆసుపత్రి, వి డెంటల్, పుష్పగిరి నేత్ర ఆసుపత్రి వైద్యులు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నారాయణ సెంట్రల్ ఆఫీస్ హెచ్ఆర్ సలుగు రాజేష్, ఆర్ఐ రాంబాబు, ప్రిన్సిపాల్ బెహరా భాస్కరరావు మాట్లా డుతూ విద్యార్థులు చదువుతో పాటు ఆరోగ్యంపై కూడా దృష్టి సారించాలన్నారు. కార్యక్రమంలో డీన్‌లు రమణమూర్తి, పాపారావు, వైస్ ప్రిన్సిపాల్స్ శిరీష, శ్రీదేవి, ఉపాధ్యాయులు, సిబ్బంది, పలు ఆసుపత్రుల వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.



## చిన్న, సూక్ష్మ పరిశ్రమల సందర్శన



**నరసన్నపేట, నవంబరు 13(వార్త):** ప్రభుత్వం ఆధ్వర్యంలో జరుగుతున్న మైక్రో, సూక్ష్మ, చిన్న, మధ్యతరగతి స్కిల్ డెవలప్మెంట్ ఉచిత శిక్షణ కార్యక్రమంలో భాగంగా పద్మావతి డిగ్రీ కళాశాల విద్యార్థినీ విద్యార్థులు గురువారం స్థానిక సుసిన్ స్పోర్ట్స్ తయారీ కేంద్రాన్ని సందర్శించారు. ఈ కార్యక్రమానికి కళాశాల అధ్యాపకురాలు నెయ్యిల జాహ్నవి ఆధ్వర్యం వహించారు. పరిశ్రమలో క్రీడా సామగ్రి తయారీ విధానం, మిషనరీ వినియోగం, ఉత్పత్తి దశలు తదితర అంశాలను సుసిన్ స్పోర్ట్స్ అధినేత షగున్ విద్యార్థులకు వివరంగా అవగాహన కల్పించారు. విద్యార్థులు పరిశ్రమలో ఉపయోగించే పరికరాలు, ఉత్పత్తి ప్రక్రియలు, మార్కెటింగ్ విధానాలపై ప్రశ్నలు అడిగి జ్ఞానం పెంపొందించుకున్నారు. ఈ సందర్భంగా %మీవీజు% ప్రోగ్రామర్ అరుణ్ కుమార్, అధ్యాపకురాలు నెయ్యిల జాహ్నవి, పరిశ్రమ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్శన ద్వారా విద్యార్థుల్లో పరిశ్రమాత్మక ఆలోచన, నైపుణ్యాభివృద్ధి పట్ల ఆసక్తి పెరిగిందని నిర్వాహకులు తెలిపారు.

## చేనేత కార్మికులకు నిత్యావసరాల పంపిణీ



**పోలాకి, నవంబరు 13(వార్త):** తుఫాన్ సమయంలో ఎన్నో ఇబ్బందుల్లో ఎదుర్కొన్న చేనేత కార్మికులకు ప్రభుత్వం అన్ని విధాల ఆదుకునేందుకు చర్యలు తీసుకుందని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి తెలిపారు. గురువారం పోలాకి మండలం ఈదులవలస పంచాయితీలో ఉన్న చేనేత కార్మికులకు ఆయన నిత్యావసర సరకులను పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ.. తుఫాన్ వల్ల మత్స్యకారులతో పాటు జీవనంలో భాగంగా చేనేత కార్మికులకు కూడా ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలియజేశారు. నాయకులు పాల్గొన్నారు.

## భోజన కార్మికులు ముగ్గురికి తీవ్ర గాయాలు



**పలాస, నవంబరు 13(వార్త):** వజ్రపు కొత్తూరు మండలంలోని నువ్వులరేవు గ్రామంలో మండల ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనం వండుతుండగా ప్రెజర్ కుక్కర్ పేలడంతో గురువారం ముగ్గురు మహిళలకు గాయాలు.

ఈ ప్రమాదంలో బైనపల్లి మోహిని, బైనపల్లి హేమ, మువ్వల దశమి గాయాలు కావడంతో... చికిత్స నిమిత్తం హుటాహుటిన పలాస ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం వండుతుండగా ఈ ప్రమాదం చోటు చేసుకుందని, ప్రస్తుతం ముగ్గురు మహిళల ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు. గాయాలైన విషయం తెలిసిన వెంటనే పలాస ఎమ్మెల్యే గౌతు శిరిష ఆసుపత్రి కి చెరుకొని గాయాలు పాలైన వారిని పరామర్శించారు. వైద్యులు తో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. బాధిత కుటుంబాలకు టిడిపి అండగా ఉంటుందని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు.

ఈమెతో పాటు ఏపీ టిపిసి చైర్మన్ వజ్జ బాబురావు, శశి భూషణ్, భావన దుర్యోధన, టిడిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్ఛాపురం మండల టీడీపీ కార్యవర్గ ప్రమాణ స్వీకారం



**ఇచ్ఛాపురం, నవంబరు 13(వార్త):** లొద్దపుట్టి తులసమ్మ జంక్షన్ వద్ద మండపం వద్ద ఇచ్ఛాపురం మండల తెలుగుదేశం కార్యవర్గ ప్రమాణ స్వీకారం జరిగింది. ఈ కార్యములో లోపింటి పద్మనాభం, దక్కత కామేశ్వరరావు, పి. బాబ్జీ, దక్కతడిల్లీ రావు ఎస్.సహదేవు, మేరుగు సూర్యనారాయణ, దుర్యోధన, మాధవరావు, ఏ.ఈశ్వరరావు, కూర్మారావు, గోపి, రాజేంద్రప్రసాద్, యువ రాజు, శేఖర్, కృష్ణ, లోకేష్, ధర్మారావు, కేత్రవాసి, గణపతి, ఎం.నారాయణ, గిన్ని బాలరాజు, రామారావు, వి.ధర్మరాజు, మోహన్, హరికృష్ణ, యర్రయ్య, ఢిల్లీ, లోహి, గణపతి, ప్రకాష్, పరశురాం, సారథి, శంకర్, సత్యం, పురు షోత్తం, బాబూరావు, అనిల్, వాసు, భీమరాజు, మురళి, రాజయ్య, దామోదర, నంహరి, కిరమణి, సారథి, నాగరాజు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉప్పాడ వీధిలో అక్రమ కట్టడం కూల్చివేత



**ఇచ్ఛాపురం, నవంబరు 13(వార్త):** ఇచ్ఛాపురం పురపాలక సంఘం పరిధిలో ఉప్పాడ వీధి వద్ద అనుమతులు లేకుండా కడుతున్న అక్రమ నిర్మాణాన్ని పట్టణ ప్రణాళిక సిబ్బంది అడ్డుకున్నారు. పునాదులు వేస్తున్న క్రమంలో నిర్మాణాన్ని పూర్తిగా మునిసిపల్ వర్కర్స్ సహాయంతో తొలగించారు. ఈ సందర్భంగా కమిషనర్ నల్లి రమేష్ మాట్లాడుతూ అనుమతి లేని అక్రమ నిర్మాణాలు ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించమన్నారు. ప్రతి నిర్మాణానికి ప్రభుత్వ అనుమతులు తప్పనిసరి అన్నారు. అదనపు నిర్మాణాలకు సైతం అనుమతులు తీసుకోవాల న్నారు. లేని యెడల నిర్మాణాలని కూల్చివేస్తామని హెచ్చరించారు.

## సాదా సీదాగా సారవకోట మండల సర్వసభ్య సమావేశం

**సారవకోట, నవంబరు 13(వార్త):** సారవకోట మండల అధ్యక్షులు చిన్నాల కూర్మినాయుడు అధ్యక్షతన మండల ప్రత్యేక సమావేశం గురువారం ఉదయం జరిగింది. మండల స్థాయిలో పలు సమస్యలు ప్రజాప్రతినిధులు సభకు వివరించగా సమాన అధికారులు సానుకూలంగా స్పందించారు ఈ విషయంలో ఎంపీపీ కూర్మినాయుడు కలుగజేసుకొని ప్రతి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఎంపీడీవో మురళీమోహన్, తహసీల్దార్ జయలక్ష్మి, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఎస్సీలకు కార్పొరేషన్ ద్వారా రుణాలు

ఏపీ మాదిగ వెల్ఫేర్ కో ఆపరేటివ్ - ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్పర్సన్ శ్రీదేవి

**శ్రీకాకుళం, నవంబరు 13 (వార్త):** అర్హులైన ఎస్సీలకు కార్పొరేషన్ ద్వారా రుణాలు అందిస్తామని ఏపీ మాదిగ వెల్ఫేర్ కో ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్పర్సన్ డా.ఉండవల్లి శ్రీదేవి అన్నారు. గురువారం ఎస్సీ కార్పొరేషన్ కార్యాలయంలో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగం ప్రకారం ఎస్సీ కార్పొరేషన్ లోన్స్, ఉపాధి హామీ పథకం, ఎస్సీలకు ఇస్తున్న రుణాలు, సబ్ ప్లాన్ అమలు, శ్రీకాకుళం జిల్లాలో ఎన్ఎస్ఎఫ్‌సి కింద 450 రుణాలకు 3వేలు అప్లికేషన్లు వచ్చాయన్నారు. కోటి 80 లక్షలు మంజూరైందని తెలిపారు. డ్రైవింగ్ శిక్షణకు 32 దరఖాస్తులు రాగా 10మంది ఎంపకయ్యారని తెలిపారు. వారికి హెవీ డ్రైవింగ్‌లో శిక్షణ ఇస్తామన్నారు. శ్రీకాకుళం జిల్లాలో ఎస్సీ కార్పొరేషన్‌కి సంబంధించి శ్రీకాకుళంలో ఐదు షాపులు, సోంపేటలో ఐదు షాపులు, మందసలు 5 షాపులు ఉన్నాయన్నారు. వాటి మరమ్మతులకు రూ.18.50 లక్షలు మంజూరయ్యాయని తెలిపారు. అనంతరం కలెక్టర్ కార్యాలయంలో ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. అలాగే శ్రీకాకుళంలో ఉమెన్స్ కాలేజీ పక్కన ఉన్న ఎస్సీ కార్పొరేషన్ షాపింగ్ కాంప్లెక్స్‌ను పరిశీలించారు. ఆమె వెంట ఈడీ ఆర్.గడ్డమ్మ, ఉత్తరాంధ్ర మాదిగల డైరెక్టర్ సుజాత, మాల కార్పొరేషన్ డైరెక్టర్ బెపుల అప్పారావు, లీడ్ బ్యాంక్ మేనేజర్ శ్రీనివాసరావు, నాగభూషణరావు, తదితరులు పాల్గొన్నారు.



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

# 16న విజయనగరంలో రాష్ట్ర సొండి కులస్తుల సమావేశం



**సోంపేట, నవంబరు 13(వార్త):** రాష్ట్ర సొండి కులస్తుల సర్వసభ్య సమావేశం ఈ నెల 16న విజయనగరం సమీపంలో ఎన్ కన్వెన్షన్ హాల్లో నిర్వహిస్తున్నట్లు ఏపీ సొండి కుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు రత్నాల కాశీ విశ్వనాథ్ చౌదరి తెలిపారు. ఆయన సోంపేటలో గురువారం విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని జిల్లాలు, మండలాల నుంచి సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని కోరారు. సామాజిక సమస్యలపై విస్తృతంగా చర్చించి ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లనట్టు పేర్కొన్నారు. ఈ సమావేశానికి ఒడిస్సా, తెలంగాణ, చతిస్గఢ్ రాష్ట్రాల కార్యవర్గ సభ్యులను కూడా ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశం సందర్భంగా వనభోజన కార్యక్రమాలు ఉంటాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు షావుకారి దివాకర్ రావు, రత్నాల శ్రీనివాసరావు, మొగిలిపురి సింహాచలపతి, రత్నాల వెంకట్రావు, రత్నాల రామారావు తదితరులు పాల్గొన్నారు.

## కాశీబుగ్గ బస్టాండ్‌లో ఒడిశా వాసి..

# అనుమానాస్పద మృతి



**పలాస, నవంబరు 13(వార్త):** కాశీబుగ్గ బస్టాండులో ఒడిస్సా వాసి అనుమానాస్పదంగా రక్తపు మడుగుల్లో మృతి చెంది ఉండడాన్ని గురువారం పోలీసులు గుర్తించారు. నిత్యం రద్దీగా ఉండే బస్టాండు సీ.సీ కెమెరా నిఘా పోలీస్ గస్తీ కూడా అక్కడ ఖచ్చితంగా ఉంటుంది. మృతుని వద్దనున్న ఆధార్ కార్డు ప్రకారం మృతుడు జగన్నాథ్ (50) సౌధాసాహి సనాసత గ్రామం, గజపతి జిల్లా ఒడిస్సాగా ఆధారాలు లభించాయి. ఈయనను ఏదైనా వాహనం డికొంద, లేక ఎవరైనా హత్య చేసి ఉంటారా అనేది అనుమానాస్పదంగా ఉంది. మృతుని తల కింద లుంగీ పెట్టుకొని పడుకునే భంగిమలో ఉన్నాడు. గాయాలు ఉండడంతో రక్తము గడ్డకట్టింది. మృతుడు గత కొంతకాలంగా ఆర్టీసీ బస్టాండ్ పైనే జీవిస్తున్నాడని, మత్తులో ఆ పైనుంచి ప్రమాదవశాత్తు పడి ఈసంఘటన జరిగి ఉండవచ్చునని స్థానికులు భావిస్తున్నారు.

సంఘటన స్థలాన్ని సి.ఐ సూర్యనారాయణ, అర్బన్ ఎస్.ఐ చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టంకు పలాస ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## తిలారు ఫ్లైఓవర్‌పై గతుకులు.. ప్రయాణికుల అవస్థలు



**జలుమూరు, నవంబరు13(వార్త):** తిలారు రైల్వే గేటు వద్ద నిర్మించిన ఫ్లైఓవర్ వంతెన గతక ల గత లగాకలగా ఉండడంతో ఆయన రాకపోకలకు అనేక అవస్థలు పడుతున్నామని పలువురు ప్రయాణిక ఆందోళన చెందారు. నిరంతరం వందలాది వాహనాల ప్రయాణం సాగించే ఈ ని రహదారి అధికారకంగా ప్రారంభం కాకముందే ఇటువంటి ఇటువంటి అవకతవకులు ఏర్పడడం ఈ క్షణాన్న ఏ ప్రమాదం జరుగుతుందోనని పలువురు ప్రయాణికులు చెందుతున్నారు. అధికారులు తక్షణమే పరిశీలించాలని కోరారు.

## తొక్కిసలాట బాధితులకు పరామర్శ



**సోంపేట, నవంబరు 13(వార్త):** ఆంధ్రప్రదేశ్ నగరాలు సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ పోతిన పైడిరాజు, జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి దున్న శ్రీనివాసరావు తదితరులు ఇటీవల కాశీబుగ్గ తొక్కిసిలాట ఘటనలో బాధితుల కుటుంబాలను గురువారం పరామర్శించారు. అలాగే ఘటన స్థలాన్ని సందర్శించి ఆలయ ధర్మకర్త పండాతో పలు విషయాలను మాట్లాడారు. చాలా దురదృష్టకరమైన సంఘటనగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉదయ భాస్కరరావు పోతిన ప్రసాద్, ఎండ అప్పారావు, లక్కోజు ధర్మారావు, కృష్ణమాచార్యులు పాల్గొన్నారు.

## ఉపకార వేతనాలకు దరఖాస్తుల ఆహ్వానం

**సోంపేట, నవంబరు 13(వార్త):** గుంటూరుకు చెందిన కౌండిన్య ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఉపకార వేతనాలకు పలు సామాజిక వర్గాల విద్యార్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తుంది. ఈ మేరకు శ్రీకాకుళం జిల్లా ప్రతినిధి దేవాడ మోహన్ రావు వార్త ప్రతినిధికి గురువారం వివరాలను వెల్లడించారు. 2024 - 2025 విద్యా సంవత్సరం లో ప్రతిభ సాధించిన శ్రీకాకుళం జిల్లా పరిధిలో శ్రీ శయన, గౌడ, యాత, శెట్టిబలిజ, ఈడిగ సామాజిక వర్గాల విద్యార్థులు ఇందుకు అర్హులని తెలిపారు. పదో తరగతిలో 500 మార్కులు సాధించిన విద్యార్థులు, జూనియర్ ఇంటర్లో ఎంపీసీలో 90%, బైపీసీలో 80%, ఎంఇ సి, హెచ్ఇసి, సిఇసి లో 70% కనీసం మార్కులు సాధించిన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. సీనియర్ ఇంటర్లో ఎంసెట్, నీట్ లలో ర్యాంకులు సాధించి మెడికల్ ఇంజనీరింగ్ కాలేజీలలో ఫ్రీ సీట్లు సాధించిన విద్యార్థులు అలాగే అగ్రికల్చర్ బీఎస్సీ, బి ఫార్మసీ ఫ్రీ సీట్లు సాధించిన విద్యార్థులు డిసెంబర్ 4 లోగా దరఖాస్తులు అందజేయాలని కోరారు. పూర్తి వివరాల కొరకు 9493907575 మొబైల్ నెంబర్ కు సంప్రదించాలని మోహన్ రావు కోరారు.



## రాష్ట్రస్థాయి టెన్నికాయిట్ టోర్నమెంట్

# కరపత్రం, బ్యాడ్జిల ఆవిష్కరణ

**మందస, నవంబరు 13(వార్త):**మందస మండలంలోని సొండిపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈ నెల 20, 21 నవంబర్ జరగనున్న రాష్ట్రస్థాయి టెన్ని కాయిట్ పోటీలు జరుగనున్నాయి. స్టేట్ టోర్నమెంట్ పురస్కరించుకుని కరపత్రం, బ్యాడ్జిలను గ్రామస్తులు, ఉపాధ్యాయుల సమక్షంలో సొండిపూడిలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుందరసాల్మన్, సిబ్బంది, సర్పంచ్ ప్రతినిధి సీహెచ్ శ్రీనివాసరావు, తలగాన మహేష్(ఎస్ఎంసీ చైర్పర్సన్ ప్రతినిధి), చింతాడ లక్ష్మీనారాయణ, కోనారి సింహాద్రి, మద్ది సత్యవరప్రసాద్, మద్ది మధుబాబు, ఎలుముల సత్యం తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సమస్యలపైన దృష్టి

**- సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత -పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష**



**పలాస, నవంబరు 13(వార్త):** పలాస నియోజవర్గంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపైనే దృష్టి సారిస్తున్నామని, సమస్యలు పరిష్కారానికి ప్రాథమిక సమస్యలు పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తున్నామని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. పలాస ఎమ్మెల్యే కార్యాలయంలో గురువారం ప్రజా దర్బార్ లో ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పలాస, సిసి రోడ్లు , వీధి దీపాలు, విద్యుత్ స్తంభాలు, తదితర సమస్యలు వచ్చాయని, కొన్ని సమస్యలను వెంటనే అధికారులతో మాట్లాడి పరిష్కారం చేశారు. ప్రజల సమస్యల్ని వెంటనే అధికారులు స్పందించి పరిష్కరించడంపై ఫిర్యాదు దారులు. హర్షం వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజల సమస్యలను పరిష్కారానికి ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నామని, వెనువెంటనే పరిష్కరి స్తామని చెప్పారు. ఏపిటిపిసి చైర్మన్ వజ్జ బాబురావు, పైరుకట్ల విఠల్, బడ్డ నాగరాజు, లోడగల కామేష్, ప్రజలు పాల్గొన్నారు.

# కొత్తపల్లి సర్పంచ్ దివ్య సేవలు అభినందనీయం



**మందస, నవంబరు 13(వార్త):** కొత్తపల్లి సర్పంచ్ సేనాపతి దివ్య, మురళి చేస్తున్న సేవలు అభినందనీయమని వక్తలు అన్నారు. కొత్తపల్లి పంచాయతీలో ఎటువంటి సమస్యలు వచ్చినా తక్షణమే స్పందించి సమస్యను పరిష్కరిస్తున్నారని వారు కొనియాడారు. పాఠశాలలో మంచినీటి సమస్య వచ్చిన వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించారని స్థానికులు, పాఠశాల సిబ్బంది తెలిపారు. స్థానిక కొత్తపల్లి ఉన్నత పాఠశాల లోని త్రాగునీటి బోర్, హేండిల్, పైభాగం పోవడంతో ఈ విషయాన్ని స్థానిక సర్పంచ్ దివ్య, మురళి దృష్టిలో పెట్టిన వెంటనే కొత్త సామాన్లు తెప్పించి, బోర్ వెల్ ను బాగుచేయించారని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కె.వేణుగోపాలరావు, పీఎంసీ ఛైర్పర్సన్ కోమటి దమయంతి, పాఠశాల సిబ్బంది, సర్పంచ్ సేనాపతి దివ్య, మురళిలకు ధన్యవాదములు తెలిపారు. అదేవిధంగా పాఠశాలకి ముందు భాగంలో ఉన్న ఒక బోర్ వెల్ కూడా మరమ్మత్తులకు గురి కాగా చుట్టుప్రక్కల ప్రజలు ఆయన దృష్టికి సమస్యను తీసుకువెళ్లిన వెంటనే, ఆ బోర్ ని కూడా బాగు చేయించారు. మంచినీరు, పారిశు ధ్యంకి సంబంధించి ఎటువంటి సమస్య వచ్చినా స్థానిక సర్పంచ్ శరవేగంగా స్పందించడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



# నాసిరకం విత్తనాలతో రైతులకు మోసం



**సోంపేట, నవంబరు 13(వార్త):** అన్నదాతకు అండగా నిలిచి వారి అభివృద్ధికి సంక్షేమానికి పాటు పడాల్సిన ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించి నాసిరకం విత్తనాలు అంటగట్టిందని జిల్లా పరిషత్ చైర్పర్సన్ పిరియా విజయ ఆరోపించారు. దీని మూలంగా ప్రస్తుతం రైతులు మూల్యం చెల్లించుకోవలసి వచ్చిందని అన్నారు. విత్తనాల్లో లోపం వలన ప్రస్తుతం ఎక్కడ చూసినా వరి పంటలో కేలీలు అధికంగా కనిపిస్తున్నాయని దీని ప్రభావం దిగుబడులపై గణనీయంగా ఉంటుందని ఆమె అన్నారు. ఇలా రైతులను నష్టాలకు గురిచేసిన ప్రభుత్వం వెంటనే సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. మేరకు ఈ మండలం జింకి భద్ర తదితర గ్రామాల్లో గురువారం ఎంపీపీ డాక్టర్ ని మ్మన దాసు, మండల వైసీపీ కన్వీనర్ సిలగాన భాస్కరరావు, జడ్పిటిసి ప్రతినిధి తడక జోగారావు పలువురు రైతులు తో కలిసి పంట పొలాలను పరిశీలించారు.

ఈ సందర్భంగా రైతులు తీవ్రంగా మోసపోయామంటూ జడ్పీ చైర్పర్సన్ వద్ద తమ గోడు వినిపించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి రైతాంగానికి న్యాయం చేయాలని నేతలు కోరారు. ఈ కార్యక్రమంలో తామాడు చంద్రశేఖర్, సాహుకారి జానకిరామ్, తట్ట షణ్ముఖరావు, బత్తుల శంకర్రావు తదితరులు పాల్గొన్నారు.

## ముద్దాయిల సమస్యల పరిష్కారానికి కృషి



**నరసన్నపేట, నవంబరు13(వార్త):** సబ్ జైల్లో ఉన్న ముద్దాయిల సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని జిల్లా న్యాయ అధికారి సేవా సంస్థ ప్రధాన కార్యదర్శి హరిబాబు తెలిపారు. గురువారం సాయంత్రం నరసన్నపేట సబ్ జైలును సివిల్ జడ్జి ఎస్ వాణి ఆధ్వర్యంలో పరిశీలించారు. ముద్దాయిలకు న్యాయవాదుల ద్వారా ఉచితంగా బెయిల్ మంజూరు చేసే విధంగా కృషి చేస్తామన్నారు. సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. న్యాయవాదులు పాల్గొన్నారు.

## ఏపీ ఎస్టీఏ జిల్లా కార్యదర్శిగా మెట్ట గోపాలకృష్ణ



**పలాస, నవంబరు 13(వార్త):** ఆంధ్రప్రదేశ్ స్కూల్ టీచర్స్ అసోసియేషన్ (ఏపీ ఎస్టీఏ) జిల్లా కార్యదర్శిగా మెట్ట గోపాలకృష్ణను నియమించి నట్లు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సప్పటి మల్లేసు, పంచాది గోవిందరాజులు గురువారం తెలియజేశారు. ఆయన పలాసలో నివాసం ఉన్న ప్పటికీ మెలియాపుట్టి మండలం మురికుంటభద్ర ప్రాథమిక పాఠశాలలో సెకండరీ గ్రేడ్ ఉపాధ్యా యునిగా పనిచేస్తున్నారు. ఆయన నియామకం పట్ల స్కూల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తమ్మినేని చందనరావు, రాష్ట్ర ఉపాధ్య క్షుడు మజ్జి చిన్నబాబు, జిల్లా సహాధ్యక్షుడు నెమలిపురి విష్ణుమూర్తి, సంయుక్త కార్యదర్శి కె.రామిరెడ్డి తదితరులు హర్షం వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూనియన్ కార్యకలాపాలకు ఆకర్షితుడినై చేరానని, సంఘం అభివృద్ధికి శక్తిమేరకు కృషి చేస్తానన్నారు.

## ఐరన్-ఫోలిక్ మాత్రల పంపిణీ



**జలుమూరు, నవంబరు13(వార్త):** తిమడం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆరోగ్య విభాగం ఆధ్వర్యంలో రక్తహీనతను నివారించేందుకు ఐరన్-ఫోలిక్ మాత్రలను ప్రతి గురువారం విద్యార్థులకు పంపిణీ చేస్తున్నారు. 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థుల్లో రక్తహీనత సమస్యలను నివారించడం ద్వారా ఆరోగ్యవంతమైన భవిష్యత్తు నిర్మాణం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఆరోగ్య శాఖ సిబ్బంది విద్యార్థులకు ఈ మాత్రల ప్రాముఖ్యతను వివరించి, వాటిని సరిగ్గా తీసుకోవాలని సూచించారు. విద్యార్థులు కూడా ఉత్సాహంగా పాల్గొని ఈ కార్యక్రమం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ప్రతీ వారమూ ఇలాంటి ఆరోగ్య కార్యక్రమాలు కొనసాగించడం ద్వారా విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి మరింత మెరుగుపడుతుందని పాఠశాల అధికారులు తెలిపారు.

## రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభం



**నరసన్నపేట, నవంబరు13(వార్త):** నరసన్నపేట టౌన్ బొరిగివలస గ్రామ రెవెన్యూ పరిధిలో ఇల్లు, ఇళ్ల స్థలాలు గతంలో నిషేధిత భూముల జాబితాలో చేరాయి. దీంతో క్రయవిక్రయాలు అవకాశం లేకుండా ప్రజలు అనేక ఇబ్బందులు పడుతుండేవారు. సమస్యను ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి దృష్టికి స్థానికులు, స్థానిక టీడీపీ నేతలు తీసుకువెళ్లారు. స్పందించిన ఎమ్మెల్యే సమస్యను అధికారులు దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించారు. బుధవారం జీవో విడుదలవడంతో రిజిస్ట్రేషన్ ప్రక్రియ మొదలైంది.

## ముందస్తుగా క్యాన్సర్‌ను గుర్తిస్తే నివారణ సాధ్యం

**పలాస, నవంబరు 13(వార్త):** ముందస్తుగా క్యాన్సర్ ను గుర్తిస్తేనే నివరణ సాధ్యమని రెంటికోట వైద్యాధికారి మౌనిక తెలిపారు. పలాస- కాశిబుగ్గ పరిధిలో గల ఎస్.బి.ఎస్.వై.ఎమ్ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ టి. ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో గురువారం జాతీయ సేవా పథకం యూనిట్ -1 పలాస మండలం దానగొర గ్రామంలో ఏర్పాటు చేశారు. జాతీయ సేవా పథకం యూనిట్ 1 రెండో రోజుకు చేరుకుంది. ఇందులో భాగంగా వీధులలో చెత్తను తొలగించడం, రోడ్లకు ఇరువైపులా కలుపు మొక్కలను తీసివేయడం లాంటివి చేయడం జరిగింది. రెంటికోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి విచ్చేసిన వైద్యురాలు డాక్టర్ మౌనిక, వారి సిబ్బంది గ్రామంలోని వారికి వైద్య పరీక్షలు నిర్వహించి రక్తపోటు, మధుమేహం వంటి వాటిని గుర్తించి దానికి తగిన మందులను తగ్గడానికి తగిన సూచనలను సలహాలను ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం యొక్క అధికారి ఎం మాధురి మరియు వాలంటీర్లు పాల్గొన్నారు. సిరిపురం గ్రామంలో ఏర్పాటు చేసిన ఎన్.ఎస్.ఎస్. యూనిట్ 2 కార్యక్రమం లో నేడు స్వచ్ఛ భారత్ కార్యక్రమం చేసి, అక్కడి ప్రజలకు క్యాన్సర్, అవి ప్రబలే కారణాలు గూర్చి వివరిస్తూ, అందుకు తగ్గ జాగ్రత్తలు వైద్యురాలు డాక్టర్ హరితచే చెప్పడం జరిగింది. కార్యక్రమంలో వారితో పాటు యూనిట్ అధికారి పి. జయమ్మ పాల్గొన్నారు.




Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546